బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

అంబర్‌పేట /కాచిగూడ / గోల్నాక, ఏప్రిల్ 5 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని గోల్నాక ఢీ మార్టు వద్ద గల జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద ఆయన నివాళులర్పించారు.

● అంబర్‌పేట ఛే నంబరు చౌరస్తాలో గోల్నాక బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి హాజరై జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, బీజేపీ నాయకుడు డాక్టర్ గౌతం రావు తదితరులు ఉన్నారు.

● గోల్నాకలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తదితరులు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

● జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కృష్ణానగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణానగర్‌లో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, వి. దానకర్ణాచారి, కృష్ణానగర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ముషీరాబాద్, ఏప్రిల్ 5: అడిక్‌మెట్ డివిజన్ కట్టంబావి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించగా అసోసియేషన్ సభ్యులు శ్యామ్ సుందర్, రాజు, జీఎన్ కేశవ్, నరేశ్, మాధవ రావు, మహేందర్, ఎంఎల్ శ్రీధర్, క్రిష్ణ, నాగేందర్, శంకర్, దశరత్, దామోదర్, పాండురంగ, బీఆర్ఎస్ నేత ముఠా జయ సింహ పాల్గొన్నారు.

గోల్నాకలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

గోల్నాకలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి డీపీ రెడ్డితో కలసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

భోలక్‌పూర్ రంగానగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్ - కవాడిగూడ, ఏప్రిల్ 5

జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నాంపల్లి గాంధీభవన్‌లో నిర్వహించారు. గాంధీ భవన్‌లో ఆయన చిత్ర పటానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు కుమార్‌రావు, కార్యదర్శి మణిలాల్ షా, భాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనాథ్, ప్రశాంత్ పూలమాల వేసి నివాళులర్పించారు. - అబిడ్స్, ఏప్రిల్ 5

జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంత రావు - అంబర్‌పేట

జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను పలు దళిత సంఘాలు బషీర్‌బాగ్‌లోని ఆయన విగ్రహం వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి విచ్చేసి బాబు జగ్జీన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నేత మందకృష్ణ మాదిగ, జగ్జీవన్‌రామ్ నేషనల్ పౌండేషన్ చైర్మన్ డాక్టర్ వంశ తిలక్, విప్లవ గాంధీ, బి. ఉమాపతి, అభిలాష్, బి.కవిత, దళిత సంఘాల నేతలు

పాల్గొని జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. - రవీంద్రభారతి, ఏప్రిల్ 5

జగ్జీవన్‌రామ్ జయంతి

లంగర్‌హౌస్ డివిజన్ ఇబ్రహీంబాగ్‌లో బస్తీ సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సిరుగుమల్లె రాజువస్తాద్, వినాయక దయానంద్, పరమానందం, వి.ఎస్.రాజు, రాకేశ్ పటేల్

జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొన్న మాజీమంత్రి పుష్పలీల, కాంగ్రెస్ ఏ , బీ బ్లాక్‌ల ప్రెసిడెంట్‌లు కూరాకుల కృష్ణ, కె.చంటి బాబు, నాయకులు పరమానందం, శ్రీరాములు

జియాగూడ ఇమాంపురలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు కోడూరి శ్రీధర్‌సాగర్, సి.బాబు - మెహిదీపట్నం ఏప్రిల్ 5

పదవీ విరమణ సభ..

చిక్కడపల్లి, ఏప్రిల్ 5 : టీఎస్ ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి రాజిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోండడ రామ్ హాజరై, యూనియన్ నాయకులతో కలిసి రాజిరెడ్డి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకుడు చంద్రశేఖర్, మదర్ డెయిరీ పూర్వ ఎండీ యుగంధర్‌రెడ్డి, జి. సత్యనారాయణ, టీఎస్ ఆర్టీసీ ఐఎన్‌టీయూసీ అదనపు కార్యదర్శి అబ్రహ్మ, గోపాల్, సాయిరెడ్డి, నాగేశ్ పాటేల్, వి.ఎస్.గౌడ్, కె.రాజలింగం, జంగయ్య పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూములు కబ్జా అవుతున్నాయని ఫిర్యాదు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి వక్ఫ్ బోర్డుకు చెందిన ఖబ్రస్తాన్ భూములు కబ్జా అవుతున్నాయని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఫిర్యాదు చేశారు. రంజాన్ పండుగకు ఏర్పాట్లు పకడ్బందీగా జరిగేలా చూడాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ స్పందిస్తూ.. కబ్జాకు గురైన భూముల విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అహ్మద్, గౌస్, ఖలీల్ పాల్గొన్నారు. - అబిడ్స్, ఏప్రిల్ 5

పద్మారావుగౌడ్‌ను కలిసిన కచ్చి, జైన్ సమాజ్ సభ్యులు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 5 : రాష్ట్రంలో అన్ని సమాజ్‌ల అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్ఎస్ చేసిన కృషి అభినందనీయమని జైన్ సమాజ్ సభ్యులు జస్మత్ పటేల్, రిథేష్ జాగిర్దార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ని ఆయన నివాసంలో గుజరాతి, పాటిదార్ సమాజ్‌ల ప్రతినిధులు ప్రకాశ్ వోరా, కాంతిలాల్ పటేల్ తదితరులతో కలిశారు. మేడ్చల్‌లోని శ్రీ ఉమియా మాతా టెంపుల్‌లో ప్రాణప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

వికసిత్ భారత్ అంటే.. బహుజనులను బాగుచేయడం

అభివాదం చేస్తున్న ఆర్. కృష్ణయ్య, గుజ్జ సత్యం, గుజ్జ కృష్ణ తదితరులు

కాచిగూడ, ఏప్రిల్ 5 : వికసిత్ భారత్ అంటే అంబాని, ఆదాని కాదని ఎస్సీ, ఎస్టీ, బీసీలైన బహుజనులను బాగుచేయడమేనని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రధాని మోదీకి సూచించారు. జాతీయ బీసీ ఉపాధ్యక్షు డు గుజ్జ సత్యం, కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో బీసీ సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతూ వేలాది మంది బీసీలతో జూన్ నెలలో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీలపై ఉన్న క్రిమీలేయర్‌ను రద్దు చేయాలన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని, జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోలా జనార్దన్, నందగోపాల్, సురేశ్, సుధాకర్, ఉ దయ్, అనంతయ్య, రాజ్‌కుమార్, నిఖిల్ పాల్గొన్నారు.

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ రింగ్‌రోడ్ సమీపంలో జరిగిన ఉపనయన కార్యక్రమంలో హైదరాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలలో ఆధ్యాత్మికత పెరగాలని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. - మెహిదీపట్నం ఏప్రిల్ 5

చెప్పులు కొనుగోలు విషయంలో వివాదం

షాప్ యజమాని దాడితో కొనుగోలుదారుడికి తీవ్ర గాయం

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 5 : చెప్పులు కొనుగోలు విషయంలో జరిగిన వివాదంలో ఓ వ్యక్తి తలకి గాయమైన ఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపిన ప్రకారం.. గౌలిగూడ చమన్, సిక్కు గురుద్వారా సమీపంలో నివాసం ఉండే అనిల్ కోఠి కామత్ లేన్‌లోని కాలేజ్ షూ షాప్‌లో చెప్పుల కొనుగోలు నిమిత్తం వెళ్లాడు. అక్కడ అనిల్‌తో షాప్ నిర్వాహకులకు కొనుగోలు విషయంలో వాగ్వాదం చోటు చేసకుంది. దీంతో అనిల్ తన సోదరుడు జి.హుస్సేనప్పకు ఫోన్ చేసి త్వరగా రావాలని సూచించాడు. దీంతో హుస్సేనప్ప తన ఇంకో సోదరుడు సాయి క్రిష్ణతో షాప్ వద్దకు వెళ్లాడు. గొడవ ఎందుకు అని సర్దిచెప్పే ప్రయత్నం చేయగా అకస్మాత్తుగా అజ్గర్, సంవ్వేద్‌ఖాన్, మహబూబ్‌లు దాడి చేసి గాయపర్చారు. ఈ దాడిలో హుస్సేనప్ప తలపై పగిలిన బీరు బాటిల్‌తో అజ్గర్ అనే వ్యక్తి దాడి చేయడంతో తలకు గాయమై తీవ్ర రక్త స్రావమైంది. మరో సోదరుడు సాయికి మెడ ఎడమ వైపుభాగంలో గాయమైంది. విషయం తెలుసుకున్న సుల్తాన్‌బజార్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వైద్య చికిత్సల నిమిత్తం ఉస్మానియా దవాఖానాకు తరలించి ఎంఎల్‌సీ 11693 కింద హుస్సేనప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. చెప్పుల కొనుగోలు విషయంలో తలెత్తిన వాదానికి తమపై దాడి చేసి గాయపర్చిన కాలేజ్ షూ షాప్ నిర్వాహకులు అజ్గర్, సంవ్వేద్ ఖాన్, మహబూ బ్‌లపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కేసును ఎస్ఐ మధుసూదన్ దర్యాప్తు చేస్తున్నారు.

సామూహిక ప్రార్థనలు

గోల్కొండ డివిజన్‌లో జరిగిన శుక్రవారం సామూహిక ప్రార్థనల్లో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ పాల్గొని రంజాన్‌కు సంబంధించిన పుస్తకాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు గులాం మొహినుద్దీన్ పాషా, మహ్మద్ హరూన్ ఫర్హాన్, అమీన్ పాల్గొన్నారు. - మెహిదీపట్నం ఏప్రిల్ 5

ఇఫ్తార్ విందు

వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రంజాన్‌ను పురస్కరించుకొని శుక్రవారం ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్, వి.శ్రీనివాస్‌రెడ్డి, కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ అమిత్ అరోరా, టెక్నికల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐలీ ప్రభాకర్, ఆఫీస్ బేరర్స్ నరేందర్‌గౌడ్, రవి యాదవ్, సత్యనారాయణ, రణధీర్ రెడ్డి, మధు, శంకర్ పాల్గొన్నారు. - ముషీరాబాద్, ఏప్రిల్ 5

ప్రత్యేక ప్రార్థనలు

రంజాన్ మాసం చివరి శుక్రవారం సందర్భంగా జుమ్మాతుల్ విదా(రంజాన్ మాసంలో చివరి శుక్రవారం) భోలక్‌పూర్‌లోని పలు మసీదులలో ఉదయం తెల్లవారు జాము నుంచి పెద్దెత్తున ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ముషీరాబాద్ బడీ మసీదులో వేల సంఖ్యలో ముస్లింలు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్స్‌యాదవ్, చిక్కడపల్లి ఏసీపీ రమేశ్, సీఐ నిరంజన్, ఎస్ఐ ప్రేమ్ కుమార్‌లు మసీదు వద్ద భారీ బందోబస్తును నిర్వహించారు. - కవాడిగూడ, ఏప్రిల్ 5

హైదరాబాద్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయం

హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను దత్తాత్రేయనగర్ డివిజన్ నటరాజ్‌నగర్ ఉమ్మడి దేవాలయాల కమిటీ ప్రతినిధులు సన్మానించారు. వారి విజ్ఞప్తి మేరకు ఆయన నల్ల పోచమ్మ ఆలయంలో పూజలు చేశారు. శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ పా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చిన పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావులకు కృతజ్ఞతలు తెలిపారు. - అబిడ్స్, ఏప్రిల్ 5

నాంపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇఫ్తార్..

నాంపల్లి నియోజకవర్గం మహ్మద్‌నగర్ డివిజన్‌లోని ఈద్గా మైదానంలో నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ విందుకు ఎంఐఎం ఆధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ విచ్చేసి ఉపవాస దీక్షను విరమించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. - మెహిదీపట్నం, ఏప్రిల్ 5

విద్యార్థి ఆత్మహత్య

అంబర్‌పేట, ఏప్రిల్ 5: డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఓ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నల్లకుంట పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్సై శ్రీనివాసరావు తెలిపిన ప్రకారం.. జగిత్యాలకు చెందిన కె.విష్ణువర్ధన్(22) అరోరా కళాశాలలో బీబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. నల్లకుంట బజాజ్ ఎలక్ట్రానిక్స్ వెనుక మరో నలుగురు స్నేహితులతో కలిసి అద్దె రూమ్‌లో ఉంటున్నాడు. గురువారం రాత్రి మిగతా స్నేహితులు వేరే దోస్తు దగ్గరకు వెళ్లారు. రూమ్‌లో విష్ణువర్ధన్ ఒక్కడే ఉన్నాడు. శుక్రవారం ఉదయం మిగతా స్నేహితులు రూమ్‌కు వచ్చి పిలువగా డోరు తెరవలేదు. దీంతో కిటికీ లోంచి చూడగా ఫ్యాను హుక్కుకు ఉరి వేసుకొని కనిపించాడు. వెంటనే నల్లకుంట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎగ్జిబిషన్ మైదానంలో ఇఫ్తార్

శంకర్‌జీ సొసైటీ సభ్యులు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి బి. హనుమంత రావు, సభ్యులు ఎన్. వినయ్‌కుమార్, డాక్టర్ వంశీతిలక్, అనిల్‌స్వరూప్‌మిశ్రా, సురేందర్‌జీ యాదవ్ పాల్గొన్నారు. - అబిడ్స్, ఏప్రిల్ 5

అలరించిన సంగీత విభావరి

వంశీ మోహనరాగాలు సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన 14 గంటల నిర్విరామ సినీగీతాల విభావరి అలరించింది. ప్రముఖ గాయకుడు వంశీమోహన్‌కుమార్ ఆధ్వర్యంలో 14 గంటల పాటు 140 పాటలను మధురంగా ఆలపించి గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డు , తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు నరేందర్‌గౌడ్, వెంకటాచారి లు వంశీమోహన్ కుమార్‌కు రికార్డు పత్రాన్ని అందజేసి సత్కరించారు. ఈశ్వర్, సుభాషిణి పాల్గొన్నారు. - ముషీరాబాద్, ఏప్రిల్ 5

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

కవాడిగూడ, ఏప్రిల్ 5 : ఇంట్లో షార్ట్ సర్క్యూట్ సంభవించి గృహోపకణాలు దగ్ధమైన ఘటన గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగింది. గాంధీనగర్ ఎస్ఐ నాగరాజురెడ్డి తెలిపిన ప్రకారం.. ఎస్‌బీఐ కాలనీలోని (ఇంటి నం.1-3-18-40-22) సురేశ్ కల్యాణ్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. గృహోపకరణాలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. రూ. 30 వేల నష్టం వాటిల్లిందని, ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని యజమాని సురేశ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనట్లు ఎస్ఐ నాగరాజు రెడ్డి తెలిపారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

నేడు రెడ్డి వివాహ పరిచయ వేదిక

కాచిగూడ, ఏప్రిల్ 5: సంఘసేవకులు శరత్‌శ్యామ్, ఎం.సాయిబాబు, బి.సుమన్‌ప్రకాశ్, ఏఎం అనూరాధ ఆధ్వర్యంలో నేడు ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్ ఫతేమైదాన్ క్లబ్‌లో రెడ్డి వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ పీస్ కమిటీ సభ్యుడు, ఈస్ట్‌జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శరత్‌శ్యామ్ తెలిపారు. శుక్రవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. రెడ్డి ఉప కులాల వారు పాల్గొనవచ్చని, ముఖ్యఅతిథులుగా నయోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ అధినేత నల్లపు ప్రభాకర్‌రెడ్డి, ఎన్ఆర్ఐ పులియాల హరిందర్‌రెడ్డి, రిటైర్డ్ ఐపీఎస్ జగన్నాథ్‌రెడ్డి, శాంతినికేతన్ స్కూల్స్ డైరెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 970 1714466లో సంప్రదించాలి.

దొంగతనాలకు పాల్పడుతున్న పాతనేరస్తుడు అరెస్టు

● రూ. 4.5 లక్షల బంగారు నగలు స్వాధీనం

ముషీరాబాద్, ఏప్రిల్ 5 : దొంగతనాలకు పాల్పడుతున్న పాతనేరస్తుడిని ముషీరాబాద్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ. 4.5 లక్షల విలువైన బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. ముషీరాబాద్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్స్‌యాదవ్ కేసు వివరాలను వెల్లడించారు. లాలాపేట్‌కు చెందిన ఎరుకల అశోక్‌కుమార్‌గౌడ్ ప్రైవేటు సంస్థలో నెట్‌వర్కింగ్ ఆపరేటర్. అతడిపై పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ నెల 1న సెయింట్ పాయిస్ స్కూల్ సమీపంలో ఉండే అనంతలక్ష్మి ఉదయం తన కూతుళ్లతో షాపింగ్‌కు వెళ్లగా నిందితుడు అశోక్‌కుమార్‌గౌడ్ తాళం పగులగొట్టి ఏడు తులాల బంగారు నగలు తీసుకొని పారిపోయాడు. ఆమె ఇంటికి వచ్చి చూడగా నగలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ పుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం నిందితుడిని అరెస్టు చేసి..7 తులాల బంగారు నగలు, ఫోన్, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. నిందుతుడిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ముషీరాబాద్ పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి ఎల్. రమేశ్‌కుమార్, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ ఆర్. నిరంజన్, డీఐ ఎండీ నదీమ్ హుస్సేన్, ఎస్సై చలపతిరెడ్డి పాల్గొన్నారు.